

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 10 | సంచిక : 240 | ఆదివారం 17 మే 2026 | పేజీలు 8 | వెల : 05



# ఏపీలో ఆర్థిక పరిస్థితి ఆందోళనకరం

- చంద్రబాబు చెప్పే సంపద సృష్టి ఇదేనా?
- ట్వీట్ చేసిన మాజీ సీఎం వైఎస్ జగన్
- అభివద్ధిలో దూసుకుపోతున్నామంటూ అబద్ధపు ప్రచారం చేస్తున్నారు
- ప్రజల దష్టిని మరల్చటానికే అభివద్ధి, సంపద సష్టి అంటూ ప్రచారం చేస్తున్నారు



**అమరావతి**

ఏపీ ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ట్వీట్ చేశారు. చంద్రబాబు ప్రభుత్వ విధానాలు, అవినీతి వలనే ఆర్థిక వ్యవస్థ దెబ్బతినింది. “అభివద్దిలో దూసుకుపోతున్నామంటూ అబద్దపు ప్రచారం చేస్తున్నారు. ప్రజల దష్టిని మరల్చటానికే అభివద్ధి, సంపద సష్టి అంటూ ప్రచారం చేస్తున్నారు” అని వైఎస్ జగన్ నిలదీశారు. “2025--26 ఆర్థిక సంవత్సరపు కాగ్ నివేదికలు చూస్తే పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. - మిగతా3లో



## డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ టాప్

- ప్రజాస్వామ్యానికి మనది మాతృదేశం: ప్రధాని మోదీ
- ది హేగ్‌లో ప్రవాస భారతీయులతో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశం
- భారత్, నెదర్లాండ్స్ కలిసి భవిష్యత్ సరఫరా వ్యవస్థపై దృష్టి
- సెమీకండక్టర్ తయారీలో భారత్ కీలక ముందడుగు వేసిందన్న మోదీ

# పిల్లలే సంపద




- మూడో బిడ్డకు రూ.30 వేలు
- నాలుగో బిడ్డ పుడితే రూ.40 వేలు: సీఎం చంద్రబాబు
- స్వచ్ఛాంధ్రలో భాగంగా నేటినుంచే ‘ఆపరేషన్ క్లీన్ స్వీప్’
- అన్ని ప్రాంతాల్లో నాలుగు రోజులపాటు ‘ఆపరేషన్ క్లీన్ స్వీప్’ ఉంటుంది
- నెలరోజులపాటు ‘ఆపరేషన్ క్లీన్ స్వీప్’ కార్యక్రమం చేస్తామన్న సీఎం చంద్రబాబు

**అమరావతి**

స్వచ్ఛాంధ్రలో భాగంగా ఈరోజు నుంచే ‘ఆపరేషన్ క్లీన్ స్వీప్’ ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అన్ని ప్రాంతాల్లో నాలుగు రోజులపాటు ‘ఆపరేషన్ క్లీన్ స్వీప్’ ఉంటుందని వెల్లడించారు. కలెక్టర్ల ఆధ్వర్యంలో నెలరోజులపాటు ‘ఆపరేషన్ క్లీన్ స్వీప్’ కార్యక్రమం ఉంటుందన్నారు. ‘ఆపరేషన్ క్లీన్ స్వీప్’లో భాగంగా ప్రతిరోజు క్లీన్‌డ్రైవ్‌లు చేయాలని సీఎం స్పష్టం చేశారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో నిర్వహించిన “స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర” కార్యక్రమంలో - మిగతా3లో

## ధర్మేంద్ర ప్రధాన్‌ను బర్తరఫ్ చేయాలి

- లేకుంటే మోదీ బాధ్యత వహించాలి
- ‘నీట్’ లీకేజీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ కలిసి భారత విద్యా వ్యవస్థను నాశనం చేశాయి
- విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణమే బర్తరఫ్ చేయాలి



## ఇకపై అర్హులకే లబ్ధి

- రేషన్ కార్డు వినియోగదారులకు అలర్ట్
- ఈ పని చేయకపోతే రేషన్ బంద్!
- ఈకేవైసీ చేయించుకోకపోతే నిలిచిపోనున్న నిత్యావసరాల పంపిణీ
- రేషన్ కార్డుదారులు వెంటనే ఈకేవైసీ చేయించుకోవాలంటున్న అధికారులు



**అమరావతి**

ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డుల్లోని సభ్యులకు ఉచితంగా బియ్యం, నిత్యావసర సరకులు పంపిణీ చేస్తున్నారు. అభివృద్ధి, ఇతర సంక్షేమ పథకాలకు ఇది ప్రామాణికంగా మారింది. ఈ క్రమంలోనే ఈ కార్డులకు ప్రాధాన్యం పెరిగింది. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు ప్రతి కార్డులోని వివరాలను ఐదు సంవత్సరాలకోసారి అప్‌డేట్ చేసుకోవాలి. ఇందుకోసం లబ్ధిదారులంతా తప్పనిసరిగా - మిగతా3లో



## సీబీఎస్ఈ కీలక నిర్ణయం 9, 10 తరగతుల్లో మూడు భాషల విధానం

- సీబీఎస్ఈలో 2026 జులై 1 నుంచి కొత్త నిబంధనలు అమలు
- త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టిన సీబీఎస్ఈ
- 10వ తరగతికి మాత్రం మినహాయింపు ఇచ్చిన బోర్డు
- మూడు భాషల్లో రెండు భారతీయ భాషలు ఉండాలని నిబంధన

# క్రీడా విధానంలో మార్పులు

- ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ పొందాలంటే అర్హత పరీక్ష తప్పనిసరి
- క్రీడా విధానానికి (2024-29) కీలక సవరణలు
- ప్రభుత్వ ఉద్యోగాలు పొందడానికి అర్హత పరీక్ష తప్పనిసరి
- ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది




**అమరావతి**

రాష్ట్ర ప్రభుత్వం క్రీడా విధానానికి (2024–29) కీలక సవరణలు చేస్తూ, దానికి సంబంధించిన మార్గదర్శకాలను శుక్రవారం విడుదల చేసింది. ఈ మేరకు క్రీడా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. తక్షణమే అమల్లోకి వచ్చేలా ప్రభుత్వ ఉద్యోగాలలో 3 శాతం క్రీడా కోటా రిజర్వేషన్‌ను పొందాలంటే క్రీడాకారులు సంబంధిత నియామక సంస్థ నిర్వహించే పరీక్షకు హాజరై అర్హత మార్కులు (పాస్) తప్పనిసరిగా సాధించాలి. ఈ రిజర్వేషన్ కేవలం మెరిట్ ఆధారంగా అర్హత సాధించిన అభ్యర్థులకు మాత్రమే వర్తిస్తుంది. మార్గదర్శకాలు ఈ కింది విధంగా ఉన్నాయి. క్రీడాకారులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక హోదాను కలిగి ఉండాలి, రాష్ట్రానికి ప్రాతినిధ్యం - మిగతా3లో




## 102 కిలోమీటర్లు రూ. 4450 కోట్లు వ్యయం

- మూడు జిల్లాలను కలుపుతూ సెమీ రింగ్ రోడ్డు
- రాష్ట్రంలో రహదారులపై దృష్టి సారించిన కూటమి ప్రభుత్వం
- అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరాలను అనుసంధానించేలా సెమీ రింగ్ రోడ్డు

**అమరావతి**

కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే దిశగా ఎన్నో కార్యక్రమాలను చేపట్టింది. అందులో భాగంగా రాష్ట్రంలో నూతన రహదారుల నిర్మాణం, మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారించింది. భవిష్యత్తు రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని, అనకాపల్లి, విశాఖపట్నం విజయనగరం జిల్లాలను అనుసంధానించే ఒక సెమీ–రింగ్ రోడ్డును నిర్మించే - మిగతా3లో

## చరిత్రలో ఉంటారో లేదో పాక్ నిర్ణయించుకోవాలి



- దాయాది దేశానికి భారత ఆర్మీ చీఫ్ స్ట్రాంగ్ వార్నింగ్
- అమాయక పర్యటకులపై పహల్గాంలో గతేడాది ఉగ్రదాడి
- ఈ క్రమంలో పాక్‌కు ఆపరేషన్ సిందూర్‌తో ధీటుగా బదులిచ్చిన ఇండియా

## బొద్దింకల్లా మారిన నిరుద్యోగులు



- తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన సీజేఐ
- ఓ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేసిన వ్యాఖ్యలపై దుమారం
- వాటిపై వివరణ ఇచ్చిన సీజేఐ
- తన వ్యాఖ్యలను వక్రీకరించారని వెల్లడి

# పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా

- బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం..
- లబ్ధిదారులకు చెక్కులు ఇచ్చిన
- మారెడ్డి లతా రెడ్డి






పులివెందుల కదిలించే వార్త మే 16
పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక భరోసా లభించింది. పులివెందుల తెలుగుదేశం పార్టీ (టీడీపీ) కార్యాలయంలో శనివారం పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి నియోజకవర్గానికి చెందిన 21 మంది లబ్ధిదారులకు సుమారు 10 లక్షల రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్వహస్తాలతో అందజేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న బాధితులకు ఈ ఆర్థిక సాయం అందింది. ఈ సందర్భంగా చెక్కులను అందుకున్న లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కష్టకాలంలో తమకు ఆర్థికంగా అండగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవికి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న కూటమి ప్రభుత్వానికి, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కోనేరులో పూడిక ద్వారా చారిత్రక జలాశయాలకు పూర్వ వైభవం

- మన ఊరు- మనగుడి-మన బాధ్యత



**వేముల కదిలించే వార్తమే 16:** వేముల వంగ గడ్డ ఆంజనేయస్వామి గుడి దగ్గర వున్న కోనేరులో మన ఊరు- మనగుడి -మన బాధ్యత అంటూ గ్రామస్థులు ఉపాధి హామీపని లో భాగంగా ఇరవై ఏళ్ల నుంచి పూడికతో నిండిపోయిన కోనేరును శుభ్రం చేశారు. వంకగడ్డ ఆంజనేయస్వామి గుడికి వందల సంవత్సరాలు చరిత్ర కలిగి ఉందని కోనేరు నీరు స్వచ్ఛంగా మారి, భక్తులకు స్నానాలకు ఉపయోగపడుతుంది.ఆలయాల వద్ద జరిగే శుభకార్యాలకు, పూజలకు ఈ నీరు అందుబాటులోకి వస్తుంది.పరిసర ప్రాంతాల్లో కాలుష్యం తగ్గి, పర్యావరణ సమతుల్యత ఏర్పడుతుందని భక్తులు, ప్రజలు చెప్తున్నారు. జేఈ మధుసూదన్ రెడ్డి సహాయ సహకారంతో పూడికను విజయవంతంగా తీయించడం జరిగింది. టెక్నికల్ అసిస్టెంట్ రామ్ నాయక్ మాట్లాడుతూ కోనేరులో పూడిక తీయడం ద్వారా చారిత్రక జలాశయాలకు పూర్వ వైభవం వస్తుంది. పూడిక మట్టిని తొలగించడం వలన నీటి నిల్వ సామర్థ్యం పెరిగి, భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయి తెలిపారు. గుడి ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా నిషేధించాలి






పులివెందుల కదిలించే వార్త మే 16
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతి నెల మూడవ శనివారము ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రోగ్రాం లో భాగంగా పులివెందుల పురపాలక సంఘము నందు కమిషనర్ సి ముని కుమార్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత రాష్ట్రము పై స్థానిక కూరగాయల మార్కెట్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించబడినది ఇందులో భాగంగా కూరగాయల మార్కెట్ నందు దుకాణదారులకు మరియు ప్రజలకు ప్లాస్టిక్ ను వాడటం వల్ల మన ఆరోగ్యానికి మరియు పర్యావరణానికి కలుగు ముప్పును విశదీకరించారు .ప్రజలందరూ ఇంటి నుంచి బజారుకు వెళ్ళినప్పుడు ఒక గుడ్డ సంచిని తీసుకొని పోవాలని సూచించారు. తద్వారా ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా తీసుకొని నిషేధించవచ్చని తెలిపారు అలాగే ప్లాస్టిక్ ను వినియోగించే దుకాణదారులకు జరిమానా విధించి వారి వ్యాపార లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు ఈ అవగాహన కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ డైరెక్టర్ మహబూబ్ బాషా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అజయ్ సచివాలయ సిబ్బంది మెప్మా సిబ్బంది మరియు దుకాణదారులు ప్రజలు పాల్గొన్నారు

# తొండూరు పి.హెచ్.సి లో జాతీయ డెంగ్యూ దినోత్సవం

- జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్:ఖాజా మౌనద్దీన్







తొండూరు కదిలించే వార్త మే 16
తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: ఖాజా మౌనద్దీన్ ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎడిస్ ఈజిప్టి దోమల వల్ల వచ్చే డెంగ్యూ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. దోమల వృద్ధిని అరికట్టడానికి ప్రతి శుక్రవారం ఇళ్లలోని నీటి పాత్రలను శుభ్రం చేసుకునే 'ఫ్రైడే-డ్రై డే' పాటించాలని పిలుపునిచ్చారు.సొంత వైద్యం వద్దు - వైద్యాధికారి డాక్టర్:గవాస్కర్ రెడ్డి మాట్లాడుతూ డెంగ్యూ వల్ల ప్లేట్‌లెట్స్ పడిపోయే ప్రమాదం ఉన్నందున ప్రజలు సొంత వైద్యం చేసుకోకూడదని వైద్యాధికారి హెచ్చరించారు. తీవ్ర జ్వరం, కీళ్ల నొప్పులు, కళ్ల వెనుక నొప్పి వంటి లక్షణాలు ఉంటే వెంటనే పిహెచ్‌సిని సంప్రదించాలన్నారు. తొండూరు ప్రభుత్వ ఆసుపత్రిలో డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు, మందులు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ: గ్రామాల్లో నిల్వ నీటి గుంతల్లో ఆయిల్ బాల్స్ వేయడం, గంబూసియా చేపలు వదలడం, ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే వంటి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఆశా కార్యకర్తలు, హెల్త్ అసిస్టెంట్లు ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించాలని, జ్వరాల కేసులు ఉంటే వెంటనే నివేదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నరేష్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మల్లయ్య, సి హెచ్ ఓ. విజయ, యం ఎల్ హెచ్ పి/ సి హెచ్ ఓ లు శిరీష, సోమేశ్వరీ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# యువతలో క్రీడా స్ఫూర్తికి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ



**కదిలించే వార్త:- రణస్థలం మే - 16**
ఎచ్చెర్ల నియోజకవర్గ యువతలో క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించే లక్ష్యంతో యువనాయకుడు ఎన్. తేజ బాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ ఈ ఆర్ ప్రీమియర్ లిగ్యూ-- మోడీ కప్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గౌరవ ఎచ్చెర్ల శాసనసభ్యులు శ్రీ నడుకుదిటి ఈశ్వరరావు , ఆంధ్రప్రదేశ్ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారి కుమారుడు కింజరాపు కృష్ణ మోహన్ నాయుడు "జేఆర్ పురం, కొండములగం" మొదటి మ్యాచ్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ రాయల్ మేక్ రమణ, డి సి ఎం ఎస్ చైర్మన్ చౌదరి అవినాష్ ,



స్టేట్ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ అన్నెపు భువనేశ్వర్ రావు, రణస్థలం మండల టీడీపీ అధ్యక్షులు లంక శ్యామ్, లావేరు మండల టీడీపీ అధ్యక్షులు ముప్పిడి సురేష్, జి. సిగడం మండల టీడీపీ అధ్యక్షులు కొమరాపు రవి కుమార్, ఎచ్చెర్ల మండల టీడీపీ అధ్యక్షులు బెందు మల్లేశ్, నాలుగు మండలాల కూటమి నాయకులు, యువత పాల్గొన్నారు.

## మహిళా భద్రత బాల్య వివాహాలు సైబర్ నేరాల పై అవగాహన

- ఎస్సై జగదీశ్వర్ రెడ్డి




లింగాల కదిలించే వార్త మే 16
లింగాల గ్రామంలోని వెలుగు కార్యాలయంలో శనివారం మహిళా భద్రత అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వైఎస్సార్ కడప జిల్లా ఎస్పీ 'షెల్కే నచికేత్ విశ్వనాథ్' ఆదేశాలతో పులివెందుల డీఎస్పీ బి. మురళీ నాయక్, రూరల్ సీఐ శాంతిలాల్, ఉత్తర్వుల మేరకు ఐసీడీఎస్, కడప దిశ పోలీసులు సహకారంతోఎస్ఐ డి. జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా"ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి' మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన, సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని చెప్పారు. అత్యవసర సమయంలో 112, 1091, 1972, 181, నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.'శక్తి యాప్' డౌన్‌లోడ్ చేసుకోవాలని, దాని ద్వారా ఒక్క క్లిక్‌తో పోలీస్ సహాయం అందుతుందని వివరించారు. మహిళల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, నిర్భయంగా సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, దిశ మహిళా పోలీసులు, వెలుగు సిబ్బంది, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అంజన్నకు విశేష పూజలు



సింహాద్రిపురం కదిలించే వార్త మే 16
సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం ,మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు ఘన సన్మానం




కదిలించే వార్త మే 16:- రణస్థలం
218 మందిని సత్కరించిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్ ఎచ్చెర్ల నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ పదో తరగతి పరీక్షల్లో 550కు పైగా మార్కులు సాధించిన 218 విద్యార్థులకు ఎచ్చెర్ల శాసనసభ్యులు శ్రీ నడుకుదిటి ఈశ్వరరావు గారు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులను వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమక్షంలో శాలువ, జ్ఞాపికలతో సత్కరించి అభినందించారు. జిల్లా ఫస్ట్ వచ్చిన ఎస్.దేవి ప్రియ, సెకెండ్ వచ్చిన రమ్యశ్రీలను, అలాగే బీసీ హాస్టల్స్ లో స్టేట్ ఫస్ట్ వచ్చిన సాయి కార్తీక్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ నడుకుదిటి ఈశ్వరరావు ఎన్ ఈ ఆర్ మాట్లాడుతూ... అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఈ విద్యార్థులు ఎచ్చెర్ల నియోజకవర్గానికి గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి ఆంధ్రప్రదేశ్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవి బాబు హాజరై విద్యార్థులను అభినందించారు. ఎన్ ఈ ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్సు డైరెక్టర్ ఎన్. తేజ బాబు మాట్లాడుతూ ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం విద్యార్థులకు మనం అందించే గొప్ప బహుమతి అన్నారు. ఈ చిన్న ప్రోత్సాహం రేపటి పెద్ద విజయాలకు నాంది కావాలని కోరుకుంటున్నానని తెలిపారు. కార్యక్రమం లో ఎచ్చెర్ల నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ శ్రీ సుగుణాకర్, నాలుగు మండలాల ఎంఈఓలు (రణస్థలం, ఎచ్చెర్ల, లావేరు, జి. సిగడం), నియోజకవర్గ బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను తనిఖీ


- ఎంపీడీఓ శ్రీనివాస రెడ్డి




సింహాద్రిపురం కదిలించే వార్త మే 16:
మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ )శ్రీనివాస రెడ్డి శనివారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం ఆయన సుంకేసుల, లోమడ,మరియు తెలికి గ్రామ పంచాయతీల పరిధిలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీల హాజరు,మస్టర్లు మరియు పని ప్రదేశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.?ప్రస్తుతం యన్ యం యం ఎస్ (నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం )యాప్ ద్వారా హాజరు నమోదు చేయడంలో ఎటువంటి సాంకేతిక సమస్యలు లేవు.కాబట్టి గ్రామీణ ప్రాంతాల్లోని శ్రామికులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డీ పేరుకొన్నారు. అర్హులైన కూలీలందరూ ఉపాధి పనులకు హాజరై,ప్రభుత్వం కల్పిస్తున్న ఈ పథకం ద్వారా ఉపాధి పొందాలని ఆయన కోరారు. ఈ తనిఖీ కార్యక్రమంలో స్థానిక ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు కూలీలు పాల్గొన్నారు.

## గండి క్షేత్రంలో భక్తుల కొరకు తాగునీటి సౌకర్యం.

- గండి చైర్మన్ కల్లూరు వెంకటస్వామి.



గండి కదిలించే వార్త మే 16
జిల్లాలోనే పుణ్యక్షేత్రంమైన గండి క్షేత్రంలో భక్తుల కొరకు తాగునీటి సౌకర్యం కల్పించినట్టు దేవస్థాన చైర్మన్ తెలిపారు. శనివారం గండి క్షేత్రాన్ని భారీగా భక్తులు తరలివచ్చారు, ఈ నేపథంలో వేసవి దృష్టిలో పెట్టుకొని త్రాగునీటిని ఏర్పాటు చేసినట్లు, గండి వీరాంజనేయ స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు అందజేసినందుకు ఆలయ సిబ్బంది సహకరించారు అన్నారు. ఈ తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయడంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# పులివెందుల టెన్త్ టాపర్లకు ఘన సన్మానం

**- 162 మంది ప్రతిభావంతులకు ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సత్కారం**

**- భూమి రెడ్డి ఉమాదేవి చేతుల మీదుగా బహుమతుల ప్రదానం**





**పులివెందుల, కదిలించే వార్త మే 16** పులివెందుల నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల భవిష్యత్తును వెలిగించే మహోన్నత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన 162 మంది విద్యార్థులకు 'ఘన సన్మాన' కార్యక్ర మాన్ని పులివెందులలోని రవణప్ప సత్రం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భూమి రెడ్డి ఉమాదేవి చేతుల మీదుగా ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. బ్రాహ్మణపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదివిన "లోమడ యజ్ఞేష్ యాదవ్" 575 మార్కులతో, పాఠశాల మొదటి స్థానంలో ప్రతిభ కనబరిచాడు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులకు తాము ఎప్పుడూ రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు, తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచేందుకు ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్దఎత్తున హాజరయ్యారు.

# ప్రభుత్వ బడుల విద్యార్థులు మహోన్నత శిఖరాలను అధిరోహించాలలి

**- పులివెందులలో విద్యార్థులకు ఘన సన్మానం**

**- ఆధ్వర్యం వహించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి దంపతులు**





**పులివెందుల కదిలించే వార్త మే 16**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, వారిని మరింత ఉన్నత స్థాయికి చేర్చేందుకు ఇలాంటి సన్మాన కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలోని సత్రం బడిలో భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మరియు వారి సతీమణి, పి4 కార్యక్రమంలో మార్గదర్శి అయినటువంటి భూమిరెడ్డి ఉమాదేవి ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ఘన సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ కడప జిల్లా ఆర్ జె డి శ్యాముల్ ,డి ఈ ఓ షంషుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలోని 54 ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన 162 మంది ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రముఖుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. విజయానికి మూలం నిరంతర కృషే: ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూవిద్యార్థులు ఉన్నత స్థానం నుండి అద్భుతమైన విజయాల వైపు ప్రయాణం సాగించడానికి ఇటువంటి కార్యక్రమాలు ప్రేరణగా నిలుస్తాయన్నారు. "లక్షలాది మంది పరీక్షలు రాసినా మీకు మాత్రమే ఇంతటి మంచి మార్కులు రావడానికి దేవుడు ఇచ్చిన జ్ఞాపకశక్తి, ఉపాధ్యాయులు అందించిన జ్ఞానం, తల్లిదండ్రుల కృషే కారణం. వారికి జీవితాంతం రుణపడి ఉండాలి. ఇప్పుడు లభించిన ఈ ఉన్నత స్థానం నుండి మీరు మహోన్నత స్థానం వైపు ప్రయాణాన్ని కొనసాగించాలి." అని ఆయన ఆకాంక్షించారు. విజయం అనేది ఒక్క రోజులో సాధించేది కాదని, నిరంతర కృషి, లక్ష్యసాధన పట్ల నిబద్ధతే విజయానికి మూలమని స్పష్టం చేశారు. ప్రభుత్వ బడుల్లోనూ ప్రతిభకు కొదవలేదని, దినపత్రికల ప్రధాన పేజీల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఫోటోలు, మార్కుల వివరాలు చూస్తుంటే ప్రభుత్వ బడుల స్థాయి ఎంతగా పెరిగిందో అర్థమవుతోందన్నారు. గత రెండు సంవత్సరాల కూటమి పరిపాలనలో విద్యా రంగంలో వచ్చిన మార్పుల వల్లే ప్రభుత్వ బడులు అంచలంచెలుగా ఈ ఘనతను సాధించాయని ఆయన పేర్కొన్నారు. కార్పొరేట్ వైపు ఉన్న చూపు.. ఇప్పుడు ప్రభుత్వ బడుల వైపు: భూమిరెడ్డి ఉమాదేవి భూమిరెడ్డి ఉమాదేవి మాట్లాడుతూ, ఒకప్పుడు కార్పొరేట్ సంస్థల వైపు మొగ్గు చూపిన వందలాది మంది తల్లిదండ్రుల చూపు.. ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల వైపు మళ్లిందన్నారు. ఈ అద్భుత ఫలితాల వల్ల రాబోయే రోజుల్లో ప్రభుత్వ బడుల్లో చేరే వారి సంఖ్య మరింత పెరుగుతుందని చెప్పారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర శ్రమ ఉంటే గ్రామీణ విద్యార్థులు కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఈ ఫలితాలు రుజువు చేశాయన్నారు. ఈ విజయాల వెనుక ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం, ప్రభుత్వ ప్రోత్సాహం ఎంతో ఉన్నాయన్నారు. విజన్ ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషితోనే విద్యావ్యవస్థలో ఈ మార్పులు సాధ్యమయ్యాయని కొనియాడారు. ప్రభుత్వ బడి పిల్లలను సత్కరించడం తనకు మిక్కిలి తృప్తిని ఇచ్చిందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,పి4 అధికారులు మరియు కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు

**- జిల్లా అధికార ప్రతినిధిగా సర్వోత్తమ్ రెడ్డి నియామకం**





**పులివెందుల కదిలించే వార్త మే 16**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా సర్వరోత్తం రెడ్డిని పార్టీ నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వాళ్ళకి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా వైఎస్ కుటుంబ సభ్యులకు ఆత్మీయంగా ఉంటూ పులివెందుల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా కూడా పనిచేయడం జరిగిందన్నారు నేను పార్టీకి చేసిన సేవలను గుర్తించి నాపై నమ్మకంతో జిల్లా అధికార ప్రతినిధిగా నన్ను నియమించినందుకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ వైఎస్ భాస్కర్ రెడ్డి తొండూరు మండల వైఎస్ఆర్సిపి ఇన్చార్జి వైఎస్ మధు రెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి దేవి రెడ్డి శివశంకర్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# పెట్రోల్ ధరల పెంపుకు నిరసనగా మోటార్ సైకిళ్లను త్రాళ్లతో లాగిన తులసి రెడ్డి, ధ్రువ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు.

**వేంపల్లె కదిలించే వార్త మే 16**

పెట్రోలు,డీజిల్ ధరల పెంపునకు నిరసనగా శనివారం వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు మోటార్ బైకులకు తాళ్లు కట్టి లాగుతూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ప్రజలు మోటార్ బైకులు,కార్లలో ప్రయాణించే పరిస్థితి లేదని,ఎద్దుల బండ్ల మీదగాని,సైకిళ్ల మీద గాని ప్రయాణించాల్సిన పరిస్థితి వచ్చిందని యెద్దేవా చేశారు. మోడీ ప్రభుత్వం కూతల,కోతల, వాతల ప్రభుత్వంగా తయారయిందని ధ్వజమేత్తారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధర పెరిగింది కాబట్టి దేశంలో పెట్రోల్ డీజిల్ ధరలు పెంచాల్సి వచ్చిందని కేంద్ర ప్రభుత్వం చెప్పడంలో సహితుకత లేదన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో తగ్గినప్పుడు దేశంలో పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించడం లేదు. అక్కడ పెంచినప్పుడు మాత్రం ఇక్కడ పెంచుతున్నారు. అక్కడ తగ్గినప్పుడు మాత్రము ఇక్కడ తగ్గించడం లేదు 2008లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధర బారెల్ కు 147 డాలర్లుగా ఉండేది. అటువంటి పరిస్థితిలో కూడా దేశంలో లీటర్ పెట్రోల్ ధర 50 రూపాయలు,డీజిల్ ధర 34 రూపాయలుగా ఉండేది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో ధర పెరిగినప్పటికీ ఇప్పుడు కూడా బారెల్ 105 డాలర్లు మాత్రమే ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో దేశంలో 113 రూపాయలకు లీటర్ పెట్రోల్, 101 రూపాయలకు డీజిల్ ధర పెంచడం న్యాయమా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ అసమర్థతకు,దోపిడీ విధానానికి ఇది మచ్చుతునక అన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్ లోనే పెట్రోల్, డీజిల్ ధరలు ఎక్కువ ఉండడం శోచనీయం. పెట్రోల్ ధర లీటర్ కు కర్ణాటకలో 106 రూపాయలు, తమిళనాడులో 104 రూపాయలు ఉండగా ఆంధ్రప్రదేశ్లో 113 రూపాయలు ఉండడం శోచనీయం. అదేవిధంగా లీటర్ డీజిల్ ధర కర్ణాటకలో 94 రూపాయలు, తమిళనాడులో 95 రూపాయలు ఉండగా ఆంధ్రప్రదేశ్లో 101 రూపాయలు ఉండడం గమనార్హం. దీనికి కారణం ఆంధ్రప్రదేశ్లో పెట్రోల్,డీజిల్ మీద వ్యాట్ శాతం ఎక్కువగా ఉండడం. పెట్రోల్ మీద కర్ణాటకలో వ్యాట్ 29.84 శాతం,తమిళనాడులో 13 శాతం కాగా ఆంధ్రప్రదేశ్లో 31 శాతం ఉంది అదేవిధంగా డీజిల్ మీద వ్యాట్ కర్ణాటకలో 21. 17%, తమిళనాడులో 11% కాగా ఆంధ్రప్రదేశ్లో 22.25% గా ఉంది దీనికి తోడు ఆంధ్రప్రదేశ్లో లీటర్ పెట్రోల్,డీజిల్ మీద



నాలుగు రూపాయలు అదనపు వ్యాట్,ఒక రూపాయి రోడ్ డెవలప్మెంట్ సెస్సు ఉన్నాయి . వీటన్నింటి వలన తడిసి మోపెడయ్ ఆంధ్రప్రదేశ్లో పెట్రోల్ డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయ.

**కాంగ్రెస్ డిమాండ్లు**

1. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు,డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి.
2. లేదా కేంద్ర ఇంధన శాఖ మంత్రి గాని,ప్రధానమంత్రి గాని రాజీనామా చేయాలి
3. ఆంధ్రప్రదేశ ప్రభుత్వం పెట్రోలు డీజిల్ మీద వ్యాట్ శాతం తగ్గించాలి.
4. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్రోలు డీజిల్ మీద అదనపు వ్యాట్ శాతాన్ని ఉపసంహరించుకోవాలి.
5. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ మీద రోడ్ డెవలప్మెంట్ శాతాన్ని ఉపసంహరించుకోవాలి.

నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం, పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గపు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ధ్రువ కుమార్ రెడ్డి,వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోపి రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,వేమయ్య, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# జూదరులపై పోలీసుల ఉక్కుపాదం - రూ 2.75 లక్షల నగదు స్వాధీనం.

**- వివరాలు వెల్లడించిన డిఎస్పి మురళి నాయక్.**



వేంపల్లె కదిలించే వార్త మే 16

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పులివెందుల డిఎస్పి మురళి నాయక్ హెచ్చరించారు. శనివారం మండలంలోని బక్కన్న గారి పల్లె సమీపంలో జూదం ఆడుతున్న ఎనిమిది మంది జూదరులను వేంపల్లి పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం వారి వద్ద నుండి రెండు లక్షల 75 వేల రూపాయల నగదు ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మురళి నాయక్ మాట్లాడుతూ, ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలిగించే జూదం, అక్రమ కార్యకలాపాలు, అసాంఘిక చర్యలను ఏమాత్రం సహించబోమన్నారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు కూడా ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు. వేంపల్లి పోలీసులు సమయానికి స్పందించి జూదరులను పట్టుకోవడం అభినందనీయమని తెలిపారు. జూదరులను అరెస్టు చేసిన వేంపల్లి సీఐ నరసింహులు,ఎస్ఐలు తిరుపాల్ నాయక్, తాహిర్ హుస్సేన్, పోలీస్ సిబ్బందిని అభినందించారు.

# వైఎస్ఆర్ సీపీ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా లోమడ రామాంజనేయ రెడ్డి.

**- లోమడ రామాంజనేయరెడ్డి.**



చక్రాయిపేట కదిలించే వార్త మే 16

కడప జిల్లా చక్రాయపేట మండలం కె.రాజుపల్లె గ్రామానికి చెందిన లోమడ రామాంజనేయరెడ్డి కి వైఎస్ఆర్సిపి లో అపూర్వ గౌరవం దక్కింది. రామాంజనేయరెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ నన్నునమ్మి నాకు పార్టీలో ఈ పదవి ఇచ్చినందుకు పార్టీ అధినేత జగనన్నకు కృతజ్ఞతలు తెలియ జే స్తున్నాను. చక్రాయపేట మండల యూత్ కన్వీనర్ గా పార్టీ కోసం తాను కష్టపడిన విషయం గుర్తించి జిల్లా యువజన విభాగం లో స్థానం కల్పించేందుకు కృషి చేసిన కడప పార్ల మెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి కి పులివెందుల ఇంచార్జి వైఎస్ భాస్కర్ రెడ్డికి,మండల ఇంచార్జి వైఎస్ కొండారెడ్డికి, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి సతీష్ రెడ్డికి హృదయ పూర్వక ధన్య వాదములు తెలియజే యుచున్నాను. అలాగే తనకు సహకరిస్తు వచ్చిన మండల నాయకులు పార్టీ కార్యకర్తలు అభిమానులకు కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మీఅందరి సహకారంతో పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేసి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు కష్ట పడతానని పార్టీ బలోపేతానికి కృషి తెస్తానని తెలిపారు.

# మున్సిపల్ మహిళా అధ్యక్షురాలిగా శశికళ,

**- ఉపాధ్యక్షురాలిగా సలీమా నియామకం**



**పులివెందుల కదిలించే వార్త మే 16**

పులివెందుల మున్సిపల్ మహిళా అధ్యక్షురాలిగా వైకాపా నాయకులు శశికళ మరియు ఉపాధ్యక్షురాలుగా గగ్గుటూరు సలీమా నియామకం కాబడ్డారు. పులివెందులలో రానున్న మున్సిపల్ ఎన్నికల లక్ష్యంగా వైకాపా ఆలోచనలో భాగంగా మహిళలకి ప్రాధాన్యతనిస్తూ పులివెందుల మున్సిపల్ మహిళా అధ్యక్షురాలిగా శశికళ ని మరియు ఉపాధ్యక్షురాలుగా గగ్గుటూరు సలీమాని నియమించినట్లు అధిష్టాన వర్గాలు సమాచారం అందించాయి. పార్టీని బలోపేతం చేసే ఆలోచనలో భాగంగా పులివెందుల మున్సిపల్ బాధ్యతలను తమకు అప్పజెప్పడం పట్ల సలీమా మరియు శశికళలు పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి ఎంపీ అవినాష్ రెడ్డికి మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. పులివెందుల మున్సిపల్ బాధ్యతలను మహిళలకు అందించడం పట్ల శశికళ మరియు సలీమాలకి పలువురు అభినందనలు తెలియజేశారు



## అధికార యంత్రాంగం ఏకపక్షంగా వ్యవహరించడం ఖండిస్తున్నాం..

**- ప్రజాసంఘాల నాయకులు**




కడప మే 16 కదిలించే వార్త

ఇటీవల అల్మాస్‌పేట ప్రాంతంలో జరిగిన ఘర్షణకు సంబంధించి అధికార యంత్రాంగం ఏకపక్షంగా వ్యవహరించిందన్న విషయాన్ని ఖండిస్తున్నామని పలు పార్టీలు, ప్రజా సంఘాల ప్రతినిధులు తెలిపారు. శనివారంకడప నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో అసోసియేషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన అవాంఛనీయ సంఘటనలపై నిజనిర్ధారణ రిపోర్టు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు ఈ సంఘటనకు సంబంధించి అన్ని అంశాలను ప1రిశీలించి నివేదిక రూపొందించడం జరిగిందన్నారు. సంఘటనకు సంబంధించి రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయన్నారు. ఈ కేసుల విషయంగా పలు నిబంధనలు ఉల్లంఘన జరిగిందని స్పష్టమవుతోందన్నారు. పోలీసు యంత్రాంగం ఒక వర్గాన్ని టార్గెట్ చేసేలా వ్యవహారించిందని స్పష్టమైందన్నారు. ఘర్షణకు సంబంధించి 24 గంటల్లోగా కారుకులను కోర్టులో హాజరు పెట్టాల్సిన పోలీసులు రోజుల తరబడి తమ ఆధీనంలో ఉంచుకున్నట్లు స్పష్టమైందన్నారు. అంతేకాకుండా ఘర్షణకు ప్రధాన కారణమైన ఫ్లెక్సీలను ఏర్పాటు చేసిన వ్యక్తులను గురించి ఆరా తీయాల్సిన అవసరాన్ని కూడా ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఆయా అంశాలపై తయారు చేసిన రిపోర్టును మైనార్టీ కమిషన్, ఎన్ఆర్‌సీ, ఇతర కమిషన్లు, హోం మంత్రికి సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నేత గాలి చంద్ర, కాంగ్రెస్‌పార్టీ నేత మహమ్మద్ అలీఖాన్‌తోపాటు ఇతర నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్ పోలీస్ పనితీరు గురించి మాట్లాడటం విడ్డూరం

## - వైకాపా నాయకుల ధ్వజం



పులివెందుల కదిలించే వార్త మే 16:
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై,ఎంపీ అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డిపై రౌడీషీటర్ విజయ్ కుమార్ రెడ్డి అవగాహన రాహిత్యంతో చేసిన ఆరోపణలను వైకాపా నేతలు తీవ్రంగా ఖండించారు. పులివెందులలో జగన్ క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైకాపా నాయకులు పద్మనాభరెడ్డి, నాగేంద్రరెడ్డి,కొంగనపల్లి రవి, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు చంద్రమౌళి,భాస్కర్ రెడ్డి మాట్లాడారు.అక్రమ దందాలు, భూకబ్జాలకు పాల్పడే విజయ్ కుమార్ రెడ్డి పోలీసుల పనితీరును విమర్శించడం 'దెయ్యాలు వేదాలు వల్లించినట్లు' ఉందన్నారు.జేఎన్టీయూ కాలేజీలో ఒకప్పుడు చిరుద్యోగిగా ఉంటూ అద్దె ఇంట్లో ఉన్న విజయ్ కుమార్ రెడ్డి,ఈ రోజు విలాసవంతమైన భవనాలు, లగ్జరీ కార్లలో తిరుగుతూ అక్రమంగా ఎలా సంపాదించారో సమాధానం చెప్పాలని నాయకులు డిమాండ్ చేశారు.అభం శుభం తెలియని యువతకు మద్యం ఆశ చూపి తన వెనుక తిప్పుకుంటూ,అక్రమాలకు అడ్డువచ్చిన వారిపై దాడులు చేయడం విజయ్ కుమార్ రెడ్డి నైజమని మండిపడ్డారు.సొంత పుట్టినరోజు వేడుకల్లో చిన్నపిల్లలతో మద్యం పోయిస్తూ చిందులు వేయించి, ఆ వీడియోలను సోషల్ మీడియాలో పెట్టడం ఆయన వికృత సంస్కృతికి అద్దం పడుతోందని ధ్వజమెత్తారు.కృష్ణుడి గుడి సమీపంలోని ప్లాట్ ఓనర్ల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసిన విజయ్ కుమార్ రెడ్డి అల్లరిమూకలు,ఇప్పుడు కోతి సమాధి వద్ద ఉన్న ప్లాట్ యజమానులను భయభ్రాంతులకు గురిచేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని వైకాపా నేతలు ఆరోపించారు. బాధితులైన పేద ప్రజలను వైకాపా నాయకులు ఆర్డీవో కార్యాలయానికి తీసుకెళ్తే, విజయ్ కుమార్ రెడ్డి అనుచరులు అనుమతి లేకుండా గన్‌మెన్‌లతో లోపలికి వచ్చి,సాక్షాత్తూ ఆర్డీవో,సీఐ ముందే పేదలను బెదిరించడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.?పాత కేసులపై రాజకీయం ?భూములపై అక్రమాలు సాగకపోవడంతోనే ఇప్పుడు అంబకపల్లి నాగరాజు హత్య కేసును కొత్తగా తెరపైకి తెస్తున్నారని విమర్శించారు. ఆనాడే బాధితుల బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానితుల పై కేసులు నమోదయ్యాయని,ఈ విషయంలో వైకాపా నాయకులను భయపెట్టలేరని స్పష్టం చేశారు.ప్రతి చిన్న విషయానికి పీఏ రాఘవరెడ్డిని లాగడం సమంజసం కాదన్నారు.?వైకాపా నాయకులు విజయ్ కుమార్ రెడ్డి గత వైఖరిని ఎండగడుతూ పలు ప్రశ్నలు సంధించారుఅర్ధరాత్రి పూట సొంత కారులో వచ్చి వైకాపా ఫ్లెక్సీలను చింపడం నిజం కాదా?వైఎస్సార్ విగ్రహానికి చుట్టిన టీడీపీ జెండాలను తొలగించారనే నెపంతో వైకాపా నేతలపై దొంగ కేసులు పెట్టించేందుకు కాళ్లకు దొంగ కట్లు కట్టుకున్నది వాస్తవం కాదా??వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే గుంటూరుకు వెళ్లి కిడ్నాప్‌లు, హత్యాయత్నాలకు పాల్పడింది నిజం కాదా? ఒకవేళ ప్రభుత్వం టార్గెట్ చేసి ఉంటే మీ ఆటలు సాగేవా??మీ నాయకుల తోటలో పేకాట ఆడిస్తుండగా పట్టుకున్న సబ్ ఇన్‌స్పెక్టర్‌పై స్టేషన్‌కు వెళ్లి దాడికి ప్రయత్నించిన చరిత్ర మీది కాదా?ప్రస్తుత పోలీస్ అధికారి నిజాయితీ ముందు నీ పేకాట స్థావరాలు,అరాచకాలు సాగడం లేదనే అసహనంతోనే నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నావు.విజయ్ కుమార్ రెడ్డి తాటాకు చప్పుళ్లకు,ఊకదంపుడు ఉపన్యాసాలకు ఇక్కడెవరూ భయపడే ప్రసక్తే లేదు.ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోవాలని వైకాపా నాయకులు హెచ్చరించారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవం.

## - డెంగ్యూను జయిద్దాం - సురక్షిత సమాజాన్ని నిర్మిద్దాం




వేంపల్లె కదిలించే వార్త మే 16
జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా డాక్టర్. పృథ్వి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినట్టు తెలిపారు. వేంపల్లె మండలములోని తాళ్లపల్లె గ్రామంలో డెంగ్యూ పట్ల ప్రజల్లో అవగాహన పెంచడం మరియు వ్యాధి వ్యాప్తిని అరికట్టడమే లక్ష్యంగా డెంగ్యూ నివారణ మనందరి సామాజిక బాధ్యత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు తెలిపారు.

### ముందస్తు జాగ్రత్తలు - ప్రజలకు సూచనలు:

ప్రతి శుక్రవారం 'డ్రై డే': ప్రతి వారం కనీసం ఒకరోజు ఇంటి లోపల, బయట ఉన్న నీటి నిల్వలను తొలగించాలి. కేవలం ఒక చెంచా నీటిలో కూడా డెంగ్యూ దోమలు గుడ్లు పెడతాయని ప్రజలు గమనించాలి.పగటిపూట అప్రమత్తత: డెంగ్యూను వ్యాప్తి చేసే 'ఎడిస్' దోమలు పగటిపూట మాత్రమే కుడతాయి. పిల్లలకు సాధ్యమైనంత వరకు శరీరాన్ని పూర్తిగా కప్పే దుస్తులు వేయాలి.నీటి నిర్వహణ: ఓవర్ హెడ్ ట్యాంకులు, సెప్టిక్ ట్యాంక్ పైపులకు దోమలు వెళ్లకుండా నెట్లను ఏర్పాటు చేసుకోవాలి. పూల కుండీలు, ఫ్రిజ్ వెనుక ట్రేలను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి.లక్షణాలు మరియు చికిత్స:హఠాత్తుగా వచ్చే తీవ్రమైన జ్వరం, కళ్ల వెనుక నొప్పి, కీళ్ల నొప్పులు డెంగ్యూ ప్రధాన లక్షణాలు.జ్వరం వచ్చినప్పుడు సొంత వైద్యం (ముఖ్యంగా పెయిన్ కిల్లర్స్) వాడటం ప్రాణాంతకం కావచ్చు. వెంటనే రక్త పరీక్ష చేయించుకోవాలి.డెంగ్యూ సోకినవారు పండ్ల రసాలు, కొబ్బరి నీళ్లు వంటి ద్రవ పదార్థాలు అధికంగా తీసుకోవడం ద్వారా ప్లేట్‌లెట్స్ పడిపోకుండా జాగ్రత్త పడవచ్చు.పులివెందుల డివిజన్ వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల తగినన్ని మందులు, టెస్టింగ్ కిట్లు ఉన్నాయి అని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ర్యాలీ లు నిర్వహించాలని ఖాజా మౌనద్దీన్ తెలిపారు విజ్ఞప్తి:"దోమల పెరుగుదలను అరికట్టడం ద్వారానే మనం డెంగ్యూను కట్టడి చేయగలము. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ప్రభుత్వానికి సహకరించాలి అని తెలిపారు.ఈ కార్యక్రమములో సి హెచ్ ఓ వెంకటరత్నం, అంకయ్య, సౌజన్య పాల్గొన్నారు.

# పులివెందుల మున్సిపల్ విభాగ అధ్యక్షుడిగా కొంగనపల్లి రవికుమార్

## - అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపిన రవికుమార్



పులివెందుల కదిలించే వార్త మే 16
వైకాపా నాయకుడు కొంగనపల్లి రవికుమార్ ని మున్సిపల్ విభాగ అధ్యక్షుడిగా నియామకం కాబడ్డారు. శనివారం వైకాపా అధినాయకత్వం విడుదల చేసినటువంటి జాబితాలో కొంగనపల్లి రవికుమార్ మున్సిపల్ విభాగ అధ్యక్షుడిగా నియమించబడ్డారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ నాపై ఉన్న నమ్మకంతో అధిష్టానం అప్పచెప్పిన బాధ్యతలను తన శక్తి మేర నిర్వహిస్తానని, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పిన అధినాయకుడు జగన్మోహన్ రెడ్డికి, ఎంపీ అవినాష్ రెడ్డికి మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డికి మరియు మున్సిపల్ మాజీ కమిషనర్ వరప్రసాద్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎన్నికలు ముగిసిన వెంటనే పెట్రోల్, డీజిల్ ధరల భారీ పెంపు ప్రజలపై భారం.

## - తక్షణమే ధరల పెంపును ఉపసంహరించాలి.
## - కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి




కడప మే 16 కదిలించే వార్త
ఎన్నికలు ముగిసిన వెంటనే పెట్రోల్ డీజిల్ ధరల భారీ పెంపు ప్రజలపై భారం, తక్షణమే ధరల పెంపును ఉపసంహరించుకోవాలనికాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి మండిపడ్డారు. శనివారం కడప డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు ముగిసిన వెంటనే పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు రూ.3కు పెంచడం ప్రజలపై మరింత ఆర్థిక భారం మోపినట్లేనని ఆమె విమర్శించారు.ఈ ధరల పెంపుతో రాష్ట్రంలో పెట్రోల్ ధర లీటరుకు రూ.109.75 నుండి రూ.113.03కు, డీజిల్ ధర రూ.97.57 నుండి రూ.100.71కు పెరిగిందని ఆమె తెలిపారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఇంధన ధరల పెంపు ద్రవ్యోల్బణాన్ని మరింత పెంచి ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వ వైఫల్యాల ఫలితమే ప్రజలు ఈ భారాన్ని మోయాల్సి వస్తోందని విజయ జ్యోతి ఆరోపించారు. 2024 పార్లమెంటు ఎన్నికలకు ముందు రూ.2 తగ్గింపు పేరుతో ప్రజలకు ఇచ్చిన ఉపశమనం ఇంకా పూర్తిగా అనుభూతి కాకముందే మళ్లీ భారీ పెంపు చేయడం ప్రజలను మోసం చేసినట్లేనని ఆమె అన్నారు. భవిష్యత్తులో మరిన్ని వసూళ్లకు కూడా ప్రభుత్వం సిద్ధమవుతోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు.ఇంధన ధరల పెంపు ప్రభుత్వ నాయకత్వ సంక్షోభానికి, పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమని ఆమె వ్యాఖ్యానించారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పెట్రోల్, డీజిల్ ధరల పెంపును తక్షణమే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.విలేకరుల సమావేశంలో కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య, జిల్లా కార్మిక విభాగం అధ్యక్షులు దాసరి శ్రీనివాసులు, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీఖ్ ఖాన్, శీలం గంగయ్య ,షామీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు అవ్వాలి.

## - ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.




తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 16 మే
తిరుపతిలోప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని ఇంచార్జి కమిషనర్ శారదా దేవి పిలుపునిచ్చారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ప్లాస్టిక్ నివారణపై పాత మునిసిపల్ కార్యాలయం నుండి శనివారం నిర్వహించిన అవగాహన ర్యాలీలో కమిషనర్ తో పాటు గ్రీనరి అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్పర్సన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, టిటిడి బోర్డు మెంబెర్ భానుప్రకాష్ రెడ్డి, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం తదితరులు పాల్గొని ప్రారంభించారు. ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే నష్టాల గూర్చి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర భాగంగా ప్రతి మూడవ శనివారం ఒక థీమ్ తో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 'ప్లాస్టిక్ ఫ్రీ స్టేట్' అనే థీమ్ తో ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించి, పూర్తిగా ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యమని తెలిపారు. తిరుపతిని ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వలన అనేక అనర్థాలు కలుగుతున్నాయని వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని తెలిపారు. ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు, జ్యూట్ బ్యాగులు వంటి పర్యావరణహితమైన వస్తువులను వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాదవ్, డి.ఈ లు రాజు, వెంకట ప్రసాద్, అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పెట్రో ధరల పెంపును ఉపసంహరించాలి.

## - బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సగిలి గుర్రప్ప డిమాండ్.



కడప మే 16 కదిలించే వార్త
పెట్రోల్, డీజిల్ పై రూ.3లు పెంచి సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారం వేయడం సమంజసం కాదని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు సగిలి గుర్రప్ప శనివారం నాడు కడప నగరంలోని బీఎస్పీ జిల్లా కార్యాలయం నుంచి విడుదల చేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పెంచిన ధరలను ఉపసంహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తున్నదన్నారు .గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.దేశంలో సరిపడా చమురు నిల్వలున్నాయని ఇప్పటిదాకా నమ్మబలికిన కేంద్ర ప్రభుత్వం ఎన్నికలు పూర్తికాగానే చమురు ధరలు పెంచడం ప్రజలను వంచించడమేనని ఆయన తీవ్రంగా విమర్శించారు.మోదీ పొదుపు చర్యలు ప్రకటించడానికి అసలు కారణం ధరల పెంపుదలకోసమేనన్నారుఇప్పటికే వంట గ్యాస్ రూ.50లు, కమర్షియల్ గ్యాస్ దాదాపు రూ.1000లు పెంచడం వలన సామాన్య మధ్యతరగతి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు.చిన్న చిన్న టిఫిన్ సెంటర్లు, హోటళ్ళు మూతపడి ఉపాధిలేక ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. ఇప్పుడు చమురు ధరలు పెంచడం వలన రవాణా రంగంపై పెనుభారం పడనుంది. ఇప్పటికే పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు మరింత పెరుగుతాయన్నారు. అంతిమంగా పేద ప్రజలు ధరలు భారం మోయవలసి వస్తుందిని, రాష్ట్ర ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ధరలు తగ్గించాలని ఒత్తిడితీసుకురావాలన్నారు. ఇదే సందర్భంలో కెజి బేసిన్లో ఆయిల్, గ్యాస్ రాష్ట్రానికి 50శాతం వాటా పొందేలా కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలని, సమస్యను అధిగమించడానికి దీర్ఘకాలంలో రాష్ట్రానికి, ప్రజలపై భారం పడకుండా మేలు జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలను ఉపసంహరించాలని, పార్టీ లేనిపక్షంలో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## తెలుగు గంగా కాలనీలో ఎన్.సి.సి వార్షిక శిక్షణ శిబిరం (ఎ.టి.సి-II) - క్యాంప్ కమాండింగ్ అధికారి ప్రారంభ ఉపన్యాసం




కడప మే 16 కదిలించే వార్త
కడప నగరంలోని తెలుగు గంగా కాలనీ, ఎన్.సి.సి నగర్ నందు 30 ఆంధ్ర బెటాలియన్ ఎన్.సి.సి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వార్షిక శిక్షణ శిబిరం (ఎ.టి.సి-)లో భాగంగా రెండవ రోజు క్యాంప్ కమాండింగ్ అధికారి కల్నల్ సూర్యనారాయణ మూర్తి ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా కల్నల్ సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ క్యాంపు జీవితం విద్యార్థులలో క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడే తత్వాన్ని బృందంగా పనిచేసే అలవాటును పెంపొందిస్తుందని అన్నారు. అంతేకాకుండా జాతీయస్థాయిలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలు మరియు తల సైనిక్ క్యాంప్ (టి.ఎస్.సి)కు సంబంధించి క్యాడెట్లకు అవసరమైన శిక్షణను అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ లలిత్ బాబు, ఎన్.సి.సి అధికారులు కెప్టెన్ డాక్టర్ నీలయ్య, లెఫ్టినెంట్ నాగ శేషాద్రి, కిరణ్ కుమార్, జయచంద్రబాబు, సురేంద్ర నాయక్, చిరంజీవి పరేడ్ శిక్షకులు సుబేదార్ సునీల్ కుమార్ మాలిక్, సుబేదార్ అనిల్ కుమార్, దిలీప్ పాల్, బాలకృష్ణ, శ్రీనివాసరెడ్డి మరియు ఆఫీస్ సూపరింటెండెంట్ సురేష్, సరస్వతి, మల్లేశ్వరి, పుష్ప రాజ్, రాజగోపాల్ రెడ్డి, సీనియర్ క్యాడెట్లు దిలీప్ పాల్గొన్నారు.

## మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ కు జన్మదిన శుభాకాంక్షలు

### - టిడిపి కడప జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ నజీముద్దీన్



కడప మే 16 కదిలించే వార్త
నంద్యాల మంత్రి ఆఫీసు యందు శుక్రవారం కడప జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు డాక్టర్ నజీముద్దీన్ ఆధ్వర్యంలో మంత్రి ఎన్ఎండి ఫారుక్ కి శాలువా వేసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అయనకు అష్టారోగ్యాలు ప్రసాదించాలని పేదవాళ్లకు ఎల్లవేళ సేవా చేసే ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జాకీరుద్దీన్, జిల్లా అధికార ప్రతినిధి మన్నూరు అక్బర్, 31డివిజన్ ఇంచార్జ్ సయ్యద్ నాయబ్,38వ డివిజన్ నాయకులు హనీఫ్, అసిఫ్, ముస్లిం మైనారిటీ నాయకుడు లయన్ పటాన్ ఖాదర్ బాషా, ఐటిడిపి టౌన్ ఆర్గనైజర్ సెక్రెటరీ అలీ భాష,ఇస్మయిల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.


# జననగణన గడువులోపు పూర్తి చేయండి.

## - ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 16 మే
తిరుపతిలోజననగణన 2027 ను గడువు లోపు పూర్తి చేయాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అధికారులు, సిబ్బందికి సూచించారు. జనన గణన 2027 లో బాగంగా ఇంటింటి నుండి సమాచారాన్ని సేకరించే విధానాన్ని శనివారం ఆమె పరిశీలించారు. ఎన్యుమరేషన్ ఆప్ ద్వారా ఏయే వివరాలను ఎలా నమోదు చేస్తున్నారనే విషయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ నగరంలో జనన గణన సమాచార సేకరణ ఆలస్యం అవుతోందని తెలిపారు. జననగనణ చేసేందుకు 625 మంది ఎన్యుమరేటర్లు, 71 మంది సూపర్ వైజర్లు, 21 మంది ఫీల్డ్ ట్రైనర్లు ఉన్నారని వారందరికీ టార్గెట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అయినా ఎందుకు ఆలస్యం అవుతోందని ప్రశ్నించారు. ఇది ఏమైనా మీకు ఇచ్చిన గడువు లోపు పూర్తి చేయాలని తెలిపారు. ఈ జననగణన లో ఎక్కడా పొరపాట్లు జరగకుండా అన్ని వివరాలు యాప్ లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి మధుసూదన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు కరుణాకర్, మోహన్, తదితరులు ఉన్నారు

# కమల్ అమృత్ వాణి-137



అనుకూలేషు న హృష్యేత్ ప్రతికూలేషు న వ్యథేత్ ।
సమచిత్తతయా యుక్తః స నరో జ్ఞానవాన్మతః ॥
తాత్పర్యం.
సుఖంలో అతిగా పొంగిపోకూడదు.కష్టంలో అధైర్యపడకూడదు.
సమతుల్య మనసు జీవనానికి బలం.స్థిరచిత్తుడు సరైన నిర్ణయాలు తీసుకుంటాడు.
ఆవేశం సమస్యలను పెంచుతుంది.
సమచిత్తత శాంతిని ఇస్తుంది. జీవితంలో మార్పులు సహజం.
స్థిరత్వమే నిజమైన జ్ఞానం.
-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో శనైశ్చర జయంతి పూజలు





అనంతపురం, కదిలించే వార్త, మే 16 :

శనైశ్చర జయంతి ని పురస్కరించుకొని సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో తపోవనం లోని శివ శక్తీ సాయి దేవాలయం లో శనివారం నాడు శనేశ్వరునికి ఉదయం పంచామృత అభిషేకం, శనికి ప్రీతికరమైన నల్ల నువ్వులతో తిలతైలాభిషేకం, నువ్వులు తో కలిపి ప్రత్యేక అర్చన, నువ్వులతో చేసినటువంటి ప్రత్యేక పిండి వంటలను స్వామి వారికి ప్రసాదం గా సమర్పించి దేవరకొండ బాలాజీ శర్మ పర్యవేక్షణలో పూజలు నిర్వహిచారని సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ తెలిపారుఅతి శ్రీగ్రంగాశనేశ్వరుని అనుగ్రహం పొందుట కొరకు,జాతక రిత్య, గోచర రిత్య, శని దశ, అంతర దశ, అష్టమ శని, అర్ధాస్టమ శని, ఎలాననాటి శని ప్రభావం ఉన్న వారు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారుఅనంతరం ప్రభుత్వ ఆసుపత్రి, దేవాలయం ఎదుట అన్న ప్రసాదాన్ని అందచేసారు.ఈ కార్యక్రమనికి సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ మాతృమూర్తి రుక్మిణి, ఆర్థిక సాయం చేసారు.ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మ శ్రీరాములు,దేవేంద్ర, సాయి ట్రస్ట్ సభ్యులు,తదితరులు, పాల్గొన్నారు.

## అర్బన్ టీడీపీలో విబేధాలు లేవు, ఉండబోవు.. ఎమ్మెల్యే దగ్గుపాటి

**- దుష్ప్రచారం చేసే వారికి నారా లోకేష్ పర్యటనే సమాధానం**

**- వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పర్యటన కార్యకర్తల్లో జోష్ నింపింది**

**- 62డివిజన్లు, 4పంచాయతీలను గెలిపించి నారా లోకేష్ కు గిఫ్ట్ గా ఇస్తామన్న దగ్గుపాటి**




అనంతపురం, కదిలించే వార్త, మే 16 :

అనంతపురం అర్బన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో ఎలాంటి విబేధాలు లేవు, ఉండబోవని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఇందుకు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పర్యటనే నిదర్శనమన్నారు. అనంతపురం నగరంలో ఈనెల 14న జరిగిన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్యటనను విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అందరం సమిష్టిగా కష్టపడి ఈ పర్యటన ఏర్పాట్లు చేశామన్నారు. కనీ వినీ ఎరుగని రీతిలో నారా లోకేష్ కు ఘన స్వాగతం పలికారన్నారు. ఈ పర్యటనలో కార్యకర్తల జోష్ చూసి నారా లోకేష్ కూడా ఎంతో సంతోషం వ్యక్తం చేశారన్నారు. అలాగే ఆయన చెప్పిన మాటలు కార్యకర్తలకు ఉత్సాహాన్ని, స్ఫూర్తిని ఇచ్చాయన్నారు. రాత్రి 11.30గంటల వరకు ఎంతో ఓపికగా ఉండి.. ప్రతి ఒక్కర్నీ పలుకరిస్తూ ఫోటో సెషన్ నిర్వహించారన్నారు. ఎక్కడా చిన్న ఆటంకం కల్గకుండా, ఎలాంటి వివాదాలకు తావు లేకుండా కార్యకర్తల సమావేశం జరిగిందన్నారు. కార్యకర్తలు ఎంతో క్రమశిక్షణగా ఉండి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. అర్బన్ నియోజకవర్గంలో విబేధాలు ఉన్నాయని ప్రచారం చేసే వారికి ఈపర్యటన ఒక సమాధానం అన్నారు. మరోవైపు నారా లోకేష్ ఇచ్చిన స్ఫూర్తితో స్థానిక సంస్థల ఎన్నికల్లో పని చేస్తామన్నారు. గతంలో అర్బన్ నియోజకవర్గంలో గెలిచి ముఖ్యమంత్రి చంద్రబాబుకు కానుకగా ఇస్తామని చెప్పి.. మాట నిలబెట్టుకున్నామన్నారు. ఈసారి 62డివిజన్లు, 4పంచాయతీల్లో గెలిచి.. నారా లోకేష్ కు కానుకగా ఇస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు రంగాచారి, పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, బెస్త పవన్ కుమార్, కడియాల కొండన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ IPS ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు

**- సైబర్ మోసాలు, గంజాయి అనర్థాలు, మహిళా రక్షణ చట్టాలు, తదితర అంశాలపై అవగాహన**



అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, మే 16 :



ఈ కార్యక్రమాలలో ఆయా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొని ప్రజలకు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళల భద్రతలో భాగంగా శక్తియాప్ , స్త్రీరక్ష పోర్టలు సేవలు మరియు రోడ్డు భద్రత, సైబర్ నేరాల నియంత్రణ, గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల కట్టడి వంటి విషయాలపై వివరణాత్మకంగా చర్చించారు. ప్రజలు అపరిచితులపై అప్రమత్తంగా ఉండాలని, ఆన్‌లైన్ మోసాల నుండి రక్షణ చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. అలాగే యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో జీవించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఏవైనా అనుమానాస్పద ఘటనలు గమనించినట్లయితే వెంటనే డయల్ 100/112 లేదా సమీప పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# తిరుపతిలో రౌడీమూకల దౌర్జన్యం

**- సూరయ్యకట్టలో వృద్ధుడి ఇంటి కబ్జాకు యత్నం.**

**- జనసేన నాయకుడినంటూ బెదిరింపులు -- దౌర్జన్యానికి అడ్డుకట్ట వేసి వృద్ధుడికి అండగా సిపిఎం**

**- ప్రేక్షక పాత్ర పోషిస్తున్న పోలీసులపై వెల్లువెత్తుతున్న విమర్శలు**



**తిరుపతి రూరల్ కదిలించే వార్త 16 మే**

తిరుపతి నగరం కపిలతీర్థం రోడ్డులోని ధోబీఘాట్ సమీపం సూరయ్యకట్ట ప్రాంతంలో ఒంటరి వృద్ధుడు తంగరాజు ఇంటిపై జరిగిన దౌర్జన్య ఘటన తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. అద్దెకు ఉంటూ ఇంటినే తమదిగా ప్రకటించడం, "జనసేన పార్టీ నాయకుడిని" అంటూ బెదిరింపులకు దిగడం, ఎమ్మెల్యే పేరు అడ్డుపెట్టుకుని బలహీనులపై దౌర్జన్యం చేయటం, పోలీసుల చుట్టూ ఒంటరి వృద్ధుడు తిరిగినా దౌర్జన్యకారులపై కేసులు నమోదు చేయకపోవటం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని వారు తెలిపారు.పేదలు, వృద్ధులను లక్ష్యంగా చేసుకుని తిరుపతి లో కొందరు రౌడీయిజంతో భయభ్రాంతులకు గురిచేయడం సమాజానికి ప్రమాదకర సంకేతమన్నారు.శనివారం నాటి ఉదయం బాధితుడి ఇంటిని పరిశీలించిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి. సుబ్రహ్మణ్యం, సిపిఎం నగర కార్యదర్శి కే. వేణుగోపాల్ మాట్లాడుతూ నేతల పేర్లు అడ్డుపెట్టుకుని బలహీనుల ఆస్తులపై కన్నేయడం, బెదిరింపులు, భౌతిక దాడులకు పాల్పడడం దుర్మార్గమన్నారు. ఇలాంటి దౌర్జన్యాలను ఏమాత్రం ఉపేక్షించబోమని, బాధిత వృద్ధుడు తంగరాజుకు సిపిఎం అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.బాధితుల కథనం మేరకు తంగరాజు ఇంటిలో బాడుగకు ఉంటున్న రాజారత్నం, అతని కుమారులు మేము జనసేన నాయకులం "ఇల్లు మాదే నువ్వు బయటకు పో" అంటూ ఒంటరి వృద్ధుడిని కొట్ టిబయటకుతరిమివేసినట్టు తెలిపారు. జనసేన నాయకుడినని చెబుతూ రౌడీలను పిలిపించి బెదిరింపులు, భౌతిక దాడులకు పాల్పడినట్లు స్థానిక ప్రజలు చెబుతున్నారు. సుమారు 20 మంది రౌడీలు మద్యం సేవించి వృద్ధుడిపై భౌతిక దాడులకు పాల్పడటమే కాకుండా, ఇంటికి తాళాలు వేసిన ఘటన దుర్మార్గమని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. వృద్ధుడికి ఎవరూ లేరన్న అదును చూసుకుని లక్షల రూపాయల విలువైన స్థలాన్ని, ఇంటిని కబ్జా చేసేందుకు ప్రయత్నించడం అమానుష చర్య అని అన్నారు.ఈ ఘటనపై స్పందించిన సిపిఎం బృందం నేడు బాధితుడి ఇంటిని పరిశీలించింది. దౌర్జన్యంగా వేసిన తాళాలను సిపిఎం ఆధ్వర్యంలో తొలగింపజేసి, వృద్ధుడి ని తిరిగి తన ఇంటిలోకి ప్రవేశించేలా చర్యలు చేపట్టడం జరిగింది. గత 30 సంవత్సరాలుగా ఆ ప్రాంతంలో నివసిస్తూ, ఇంటికి సంబంధించిన ఒరిజినల్ పట్టా, మున్సిపల్ పన్ను రసీదులు సహా అన్ని చట్టబద్ధ పత్రాలు తంగరాజు పేరుపైనే ఉన్నాయని నాయకులు తెలిపారు. తన కష్టార్జితంతో నిర్మించుకున్న ఇంటి నుంచి వృద్ధుడిని బయటకు నెట్టివేయడం మానవత్వానికే మచ్చ అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాజారత్నం, అతని కుమారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు అందజేసినట్లు తెలిపారు. న్యాయం జరిగే వరకు సిపిఎం ఆధ్వర్యంలో బాధితుడికి అండగా నిలిచి పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు జరుగుతున్న అన్యాయాలపై స్పందించి పేదలకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఆర్. లక్ష్మి, పి. బుజ్జి, ఎం. రాజు, ఎండి. శ్రీనివాసులు, పార్థసారథి, సుజాతమ్మ, సిద్ధు, స్థానికులు ఉమా తదితరులు పాల్గొన్నారు.

# 8 మంది తట్టలు తొలగించారు తిరుమల లో రాజేష్ ఆచ్చారి, జనసేన నగర ప్రధానకార్యదర్శి,




**తిరుపతి కదిలించే వార్త 16 మే** తిరుపతి ప్రెస్ క్లబ్లోవరహాస్వామి గెస్ట్ హౌస్ ప్రాంతంలో రెండు వారాల కిందట 8 మంది వైసిపి నాయకులు తట్టలు పెట్టారు మరో 8 మందికి మాత్రం అధికారులు తట్టలు పెట్టుకునేందుకు అనుమతించ లేదుఆ 8 మంది న్యాయం చేయమని మమ్మల్ని కోరారుదీంతో మేము గురువారం తట్టలు పెట్టిస్తే అధికారులు దౌర్జన్యంగా తొలగించారు. వైసిపి నాయకుల 8 తట్టలు మాత్రం ఇప్పటికీ తొలగించ లేదువైసిపి నాయకుల వద్ద ఉన్న కాయితాలే మా వద్దా ఉన్నాయి.అధికారులు చెబితే తట్టలు పెట్టుకోవచ్చన్న విజిలెన్స్ అధికారులు వారికి చెప్పిన అధికారి పేరు చెప్పాలి. ఆ అధికారికి చెప్పిన నాయకుడు ఎవరో ప్రకటించాలి. ఈ వ్యవహారంతో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సంబంధం లేదుప్రతిసారి ఎమ్మెల్యే పేరును లాగడం తగదు. వైసిపి పాలనలో అనధికారికంగా పెట్టిన సుమారు రెండు వందల తట్టలను తొలగించాలని ఎమ్మెల్యే పలుమార్లు టిటిడి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. రెండేళ్ళు అవుతున్నా టిటిడి అధికారులు ఒక్క తట్టా ఈ రోజుటికి తొలగించ లేదు.పేదలైన ఎనిమిది మందికి అధికారులు తట్టలు పెట్టుకునేందుకు అనుమతించాలిఅధికారులు అనుమతించకుంటే సిఎం, డిప్యూటీ సిఎంల దృష్టికి సమస్య తీసుకెళ్తాం.వైసిపి నాయకుల అడుగులకు మడుగులు వొత్తే అధికారులు తప్పక శిక్ష అనుభవిస్తారు. ప్రెస్ మీట్ లో పాల్గొన్న జనసేన సీనియర్ నాయకులు సుధాకర్, వీరా, సురేష్, కిరణ్ తదితరలు.

## ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి పుట్టినరోజునా ఘనంగా నిర్వహించిన శ్రీ మహర్షి వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య







**తాడిపత్రి, కదిలించే వార్త, మే 16 :**



ఈరోజు మా ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగ శుభాకాంక్షలు శ్రీ శివ కృష్ణ సాయి వృద్ధాశ్రమం లో కేక్ కటింగ్ అన్నదాన కార్యక్రమాలు. ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు. జరిగింది.తెలిపిన శ్రీ మహర్షి వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుష్ప నారాయణ రెడ్డి శ్రీ మహర్షి వాల్మీకి సేవాదళ్ ఉపాధ్యక్షుడు బోడాయిపల్లి ఆది రైతు సంఘం నాయకుడు నీలకంఠారెడ్డి శ్రీ మహర్షి వాల్మీకి సేవాదళ్ అనంతపురం జిల్లాఇంచార్జ్ గంగరాజు వాల్మీకి సంఘం వరదాయ పల్లి శ్రీరాములు. ఎస్సీ ఎస్టీ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బెస్తల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

**- త్వరలోనే వ్యాస మహర్షి విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయిస్తాం**

**- బెస్త సంఘం నాయకులకు ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ**

**- ఎమ్మెల్యే దగ్గుపాటిని సన్మానించిన చేపల హరి, ఇతర నాయకులు**






**అనంతపురం, కదిలించే వార్త, మే 16 :**

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో బెస్తల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం జిల్లా బెస్త సేవా సంఘం నూతన అధ్యక్షుడిగా తెలుగుదేశం పార్టీకి చెందిన చేపల హరి ఇటీవల ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో బెస్త సంఘం నాయకులు ఎమ్మెల్యే దగ్గుపాటిని మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటిని చేపలహరి ఘనంగా సత్కరించారు. అనంతరం వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. నగరంలో 12వేల మంది బెస్తలు ఉన్నామని.. మా కులదేవత అయిన గంగమ్మ, పోలేరమ్మ అమ్మవారికి దేవాలయం, కమ్యూనిటీ హాల్ నిర్మించుకున్నామన్నారు. కానీ ఇక్కడ కాంపౌండ్ వాల్ లేక పశువులు లోపలికి రావడం, చిన్న చిన్న దొంగతనాలు జరుగుతున్నాయన్నారు. అందుకే ఆలయానికి, కమ్యూనిటీ హాల్ కు కాంపౌండ్ వాల్ నిర్మించాలన్నారు. అలాగే వ్యాస మహర్షి విగ్రహ ఏర్పాటుకు నగరంలో స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ బెస్తలు చాలా ఏళ్లుగా టీడీపీ వెంట నడుస్తున్నారని.. వారి సమస్యలు పరిష్కరించడం మా బాధ్యత అన్నారు. చేపల హరి అధ్యక్షుడు కావడం సంతోషంగా ఉందని.. ప్రమాణస్వీకారం నగరంలో ఘనంగా ఏర్పాటు చేయాలని ఆ కార్యక్రమానికి తాను తప్పకుండా హాజరవుతానన్నారు. అలాగే మంత్రి కొల్లు రవీంద్రను కూడా ఆహ్వానించాలన్నారు. మరోవైపు వ్యాస మహర్షి విగ్రహ ఏర్పాటుకు స్థలం కావాలని మంత్రి నారా లోకేష్ దృష్టికి ఇప్పటికే వారు తీసుకెళ్లారన్నారు. ఆయనకు వినతిపత్రం ఇచ్చిన 24గంటల్లోపే నా వద్దకు పంపారన్నారు. ఇది మంత్రి నారా లోకేష్ ప్రజా సమస్యల పట్ల ఉన్న చిత్తశుద్ధి అన్నారు. కచ్చితంగా నగరంలో వ్యాస మహర్షి విగ్రహ ఏర్పాటు స్థలాన్ని కేటాయించేలా చూస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హామీ ఇచ్చారు.



# పండగ షాపింగ్‌కు కోత!



రోజురోజుకూ పెరుగుతున్న ధరలు ప్రజల జేబులకు చిల్లులు పెడుతున్నాయి. దీంతో జనం ఖర్చులు తగ్గించుకునే ఆలోచనలో ఉన్నారు. తాజాగా జరిగిన ఓ సర్వేలో ఈ విషయమే వెల్లడైంది. భారతదేశంలోని ప్రధాన నగరాల్లో కొద్దిశాతం మంది మాత్రమే ఈ దసరా, దీపావళి సీజన్‌లో గతేడాదితో పోలిస్తే షాపింగ్ బడ్జెట్ పెంచే అవకాశం ఉందని 'యుగవ్ ఇండియా' సర్వే తెలిపింది. సర్వేలో పాల్గొన్న వారిలో దాదాపు 31 శాతం మంది మాత్రమే 2022తో పోలిస్తే ఈ సీజన్‌లో ఎక్కువ మొత్తం ఖర్చు చేయనున్నట్టు చెప్పారు. అయితే, పోయిన సంవత్సరం ఈ సంఖ్య 36 శాతం. ఇక రెండు వంతుల మంది మాత్రం.. గత ఏడాదితో పోలిస్తే తమ ఇంటి ఖర్చులు బాగా

# బిర్యానీలో నిమ్మరసం పిండుకుంటున్నారా..



సాధారణంగా నిమ్మకాయలో ఎన్నో ఔషధ గుణాలుంటాయి. ఒంట్లో వేడిని తగ్గించడానికి, డీహైడ్రేషన్‌కు గురైన బాడీని వెంటనే హైడ్రేట్ చేయడానికి నిమ్మరసాన్ని వినియోగిస్తుంటారు. పరగడుపునే నిమ్మరసంతో షర్బత్ చేసుకుని తాగితే కడుపులోని మలినాలు సులువుగా బయటికి పోతాయంటున్నారు. అదేవిధంగా కొన్ని రకాల ఆహార పదార్థాలకు కూడా నిమ్మ పులుపు తోడైతే ఆ ఆహారానికి కమ్మదనం వస్తుంది. కానీ, ఈ నిమ్మరసం కొన్ని రకాల ఆహార పదార్థాలతో కలిస్తే విషపూరితం అయ్యే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణుల చెబుతున్నారు. మరి నిమ్మరసంతో కలపకూడని ఆ పదార్థాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.. పాల ఉత్పత్తులతో నిమ్మరసాన్ని కలపగూడదు. ఏ రకమైన పాల ఉత్పత్తులతో కూడా నిమ్మకాయను కలిపి తీసుకోకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందంటున్నారు. పాలు, నిమ్మరసం ఒకేసారి తాగడం ఆరోగ్యానికి హానికరమని, దాంతో గుండెల్లో మంటగా అనిపించడం, వాంతులు అవడం లాంటి సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. అదేవిధంగా మసాలా వంటకాల్లో కూడా నిమ్మరసాన్ని ఉపయోగించడం మానుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. బిర్యానీలు, ఇతర మసాలా ఆహారాల్లో ఘాటును భరించడం కోసం, పుల్లని రుచి కోసం చాలా మంది నిమ్మరసాన్ని పిండుకుంటారు. కానీ దానివల్ల ఎసిడిటీ బారినపడే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. ఎందుకంటే నిమ్మకాయలో సిట్రిక్ యాసిడ్ ఉండటమేగాక ఆ నిమ్మకాయ పిండుకోవడంవల్ల మసాలా ఘాటు తగ్గుతుంది. దాంతో అతిగా మసాలాను తీసుకుంటాం. ఇది ఎసిడిటీకి కారణమవుతుంది. రెడ్ వైన్ తీసుకునేటప్పుడు కూడా నిమ్మకాయను ఏ రూపంలోనూ తీసుకోవద్దని నిపుణులు చెబుతున్నారు. నిమ్మ రసం వైన్ రుచిని, వాసనను చెడగొట్టడమేగాక ఆరోగ్యానికి హాని చేస్తుందంటున్నారు. పెరుగు, చల్ల లాంటి పాల ఉత్పత్తులతో కూడా నిమ్మరసం తీసుకోవడం మంచిది కాదంటున్నారు. ఆయుర్వేదం ప్రకారం పాల ఉత్పత్తులతో నిమ్మరసం జోడించడం ఆరోగ్యానికి హానికరమంటున్నారు. శరీరంలో ఎసిడిటీని



# జై..జపాండి

ఆసియా తూర్పు భాగంలోని జపాన్‌కు, ఐరోపాలోని స్కాండినేవియా ప్రాంతానికి పెద్దగా పోలికలు లేవు. ఒక్క గృహాలంకరణ విషయంలో మాత్రం.. ఉమ్మడి అభిరుచులు ఉన్నాయి. జపాన్‌లోని జపా, స్కాండినేవియాలోని ఆండీలను కలపగా ఏర్పడిన గృహాలంకరణ శాస్త్రమే జపాండి. మినిమలిజం జపాండి ప్రత్యేకత. ప్రకృతి సిద్ధమైన మెటీరియల్‌నే ఉపయోగిస్తారు. ప్లాస్టిక్, ఫైబర్ నిషిద్ధం. తేలికైన రంగులనే ఎంచుకుంటారు. ముదురు వర్ణాలు దూరం దూరం. సహజమైన వెలుగులకు విలువ ఇస్తారు. కృత్రిమ విద్యుత్ దీపాలు దాదాపుగా ఉండవు. చెక్క లేదా రాతితో చేసిన అలంకరణ వస్తువులు వాడతారు. ప్రతి మూలా పూలకుండీ ఉండాల్సిందే. గదిని ఫర్నిచర్‌తో నింపేయకుండా.. ఒకటి రెండు వస్తువులకే పరిమితం చేస్తారు. గదిలోకి సహజమైన వెలుతురు ధారాళంగా వచ్చేలా చూస్తారు. ఈ శైలిలో దాదాపుగా కర్టెన్లు ఉండవు. సూర్యకాంతిని అడ్డుకోవడం పాపమని నమ్ముతారు. తెలుపు, తేలికైన ఇసుక రంగు, లేత గచ్చకాయ రంగులకు జపాండి అలంకరణలో పెద్దపీట వేస్తారు. లేత బూడిద, లేత గులాబీ, లేత నీలం, లేత ఆకుపచ్చ రంగులనూ జొప్పిస్తారు. ఫర్నిచర్ విషయానికి వస్తే రోజువారీ వాడుకలో పనికొచ్చే వాటికే స్థానం. అవసరానికి

# డ్రోన్.. నీళ్ల అడుగున!

పక్షిలా గాలిలో విహరిస్తూ ఫొటోలూ, వీడియోలూ తీసే డ్రోన్‌లనే మనం చూశాం. కానీ నీటిలో చేపలా ఈదుతూ అక్కడి అందాలను బంధించే డ్రోన్‌లూ ఇప్పుడు వస్తున్నాయి. 'ఓషన్‌ఐ' పేరుతో యు కేన్ రోబోటిక్స్ సంస్థ రూపొందించిన డ్రోన్ అలాంటిదే. మహా సముద్రపు నీటి ఒత్తిడిని సైతం తట్టుకునే దీనికి 4కె రిజల్యూషన్ కెమెరాతో పాటు, హై, లో బీమ్‌ల ఎల్‌యీడీ లైట్లు ఉంటాయి. దీనివల్ల సముద్రపులో లోతుల్లో మసకగా ఉండే చోట్లా వీడియోలు, ఫొటోలు తీయగలదు. 100 మీటర్ల లోతు వరకూ వెళ్లి, డైవర్లు కూడా చేరుకోలేని ప్రాంతాలను చూపించగలదు. 360 డిగ్రీల కోణంలో ఎటు కావాలంటే అటు తిరుగుతుంది. జాయ్ స్టిక్‌లాంటి రిమోట్ సాయంతో నియంత్రించవచ్చు. ఆ దృశ్యాలన్నీ ఫోన్ ద్వారా చూడొచ్చు. ఒకసారి చార్జింగ్ పెడితే అరగంట పాటు పనిచేస్తుంది. ఇందులో 64 జీబీ మెమరీ ఉంటుంది. దీనికి ఉండే చిన్ని చేతుల్లాంటి అమరిక సాయంతో చిన్నా చితకా వస్తువులను,






# ఇంట్లోనే పిజ్జా చేసుకునేలా సరికొత్త మేకర్!

ఈ రోజుల్లో ఇంట్లోనే పిజ్జా మేకర్ ఉండాలని కోరుకుంటున్నారు పిజ్జా లవర్స్. ఈ ప్రొఫెషనల్ ఓవెన్ వంటగదిలో ఉంటే.. ఇష్టమైన పిజ్జాలను నచ్చిన విధంగా తయారు చేసుకోవచ్చు. మెషిన్ దిగువన ఉండే డ్యూయల్ హీటింగ్ ఎలిమెంట్స్ పైనున్న సిరామిక్ పిజ్జా ట్రేని వేడి చేస్తాయి. ఈ బేకింగ్ స్టోన్ పిజ్జాని వేగంగా గ్రిల్ చేస్తుంది. లో, హై, మీడియం అనే ఆప్షన్స్‌తో రూపొందిన ఈ మేకర్.. ఉపయోగించడం చాలా సులభం. పై మూడు ఆప్షన్స్‌తో టెంపరేచర్‌ని అడ్జస్ట్ చేసుకోవచ్చు. దీనిలో సుమారుగా 11 అంగుళాల పిజ్జాను తయారు చేసుకోవచ్చు. ఇదే మోడల్‌లో కలర్స్, ఆప్షన్స్ వేరువేరుగా ఉండే డివైస్‌లు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి.

# దేశంలోనే అత్యంత పురాతన దేవాలయం!



ఇది మన దేశంలోనే అత్యంత పురాతన దేవాలయం. జార?ండ్‌లోని రామ్‌గఢ్ గ్రామంలో సోన్ నదీ తీరానికి చేరువలో పొంరా పహాడ్ కొండ మీద కొలువై ఉన్న ఈ దేవాలయం క్రీస్తుశకం 108 సంవత్సరం నాటిది. ఇది శాక్తేయ ఆలయం. ఇందులో కొలువై ఉన్న దుర్గాదేవిని ముండేశ్వరీదేవిగా పిలుస్తారు. అందువల్ల ఈ ఆలయం ముండేశ్వరీ ఆలయంగా ప్రసిద్ధి పొందింది. ఇదే ఆలయంలో శివుడు మండలేశ్వరుడిగా కొలువై పూజలందుకుంటున్నాడు. అసలు ఇక్కడి ముండేశ్వరి మొదటి పేరు మండలేశ్వరి అని, ముండుడు అనే రాక్షసుణ్ణి సంహరించడం వల్ల ముండేశ్వరి అనే పేరువచ్చిందని చెబుతారు. ఈ పురాతన ఆలయాన్ని 1915 సంవత్సరం నుంచి భారత పురాతత్త్వ శాఖ పరిరక్షిస్తూ వస్తోంది. ఈ ఆలయంలో ఏటా మహాశివరాత్రి, వసంత నవరాత్రులు, శరన్నవరాత్రులు జరుగుతాయి.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710